బాలికా విద్యకు ప్రభుత్వ ప్రాధాన్యం

- ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- అడవిదేవులపల్లిలో కేజీబీవీ పాఠశాల భవనం ప్రారంభం

కేజీబీవీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి, జూలై 11: బాలికల విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రూ.2.70 కోట్లతో నిర్మించిన కేజీబీవీ పాఠశాల భవనం గురువారం వారు ప్రారంభించి మాట్లాడారు. బాలికలు చదువు మధ్యలో మానేయకుండా బాల్య వివాహాలను నిరోధించడానికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు దోహదపడుతాయన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల నమ్మకాలకు అనుగుణంగా గుణాత్మకమైన విద్యను అందించి బాలికల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. బాలికలకు పాఠ్యాంశాలను నిర్మాణాత్మకంగా సాంకేతికతను జోడించి ఉపాధ్యాయులు అర్థవంతంగా విద్యాబోధన చేయాలన్నారు. వన మహోత్సవం సందర్భంగా పాఠశాలలో మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సురేశ్, ఎంపీడీఓ కరుణాకర్‌రావు, ఎంఈఓ బాలాజీనాయక్, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, నాయకులు పొదిల శ్రీనివాస్, రమావత్ బాలూనాయక్, బండి నాగేశ్వర్‌రావు, బండి నర్సింహారావు, గొడుగు హనుమయ్య, పెద్దింటి రామ్మూర్తి, హెచ్ఎం వరలక్ష్మి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి : ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, జూలై 11: మిర్యాలగూడ పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పట్టణ పారిశుధ్య కార్యక్రమాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రి నుంచి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'నేను నా మిర్యాలగూడ' అని ప్రతి మిర్యాలగూడ వాసి గర్వంగా చెప్పుకునే విధంగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానన్నారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉన్నందున డ్రైనేజీలను పారిశుధ్యం ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. మిర్యాలగూడ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అందుకు ప్రజల సహకారం కూడా చాలా అవసరమన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని పారిశుధ్యం, విద్య, వైద్యంలో ముందుండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ జట్టుకు జెర్సీ అందజేత

జెర్సీల పంపిణీలో పాల్గొన్న గంట్ల అనంతరెడ్డి

రామగిరి, జూలై 11: ఈనెల 12 నుంచి 14 వరకు మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తిలో జరుగనున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్న జిల్లా జట్టుకు జిల్లా కేంద్రంలోని న్యూస్ స్కూల్ అడిటోరియంలో ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిభను కనబర్చి జట్టును విజయకేతనం ఎగురవేయాలని తెలిపారు. జెర్సీలను ఫుట్‌బాల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండారు ప్రసాద్ సహకారంతో అందించారు. అలాగే ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఓరుగంటి శ్రీనివాస్ భగవద్గీత, వాటర్ బాటిల్స్ అందజేవారు. కార్యక్రమంలో కోచ్‌లు బాధ్యులు కందగట్ల దాస్, సుమిత్ర, హుస్సేన్, కరుణాకర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారి నుంచి యువతను కాపాడుకుందాం : ఏఐపీఎస్ఓ

సమావేశంలో మాట్లాడుతున్న కేవీఎల్

రామగిరి, జూలై 11: డ్రగ్స్ మహమ్మారి నుంచి యువత విలువైన జీవితం కోల్పోతుందని దానిని నుంచి యువతను, దేశాన్ని కాపాడుకుందాం అని, అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపీఎస్ఓ) రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్ పిలుపునిచ్చారు. ఏఐపీఎస్ఓ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓఎస్ భవనంలో గురువారం నిర్వహించిన ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వతంత్ర భారతదేశంలో అలీన విధానం అమలు కావడం లేదని దీని మూలంగా యుద్ధోన్మాదం, మతోన్మాదం పెచ్చరిల్లిపోతుందని పేర్కొన్నారు. దేశంలో ఉన్న మేధావులు శాంతి ఉద్యమకారులు యుద్ధోన్మాదం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అందులో భాగంగా ఆగస్టు 16, 17, 18లలో ఢిల్లీలో ఏఐపీఎస్ఓ జాతీయ సమితి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంతుల శంకరయ్య అధ్యక్షత వహించగా సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య, గుర్రం వెంకట్‌రెడ్డి, కోమటిరెడ్డి ప్రద్యుమ్నారెడ్డి, శ్యామల నాగసైనారెడ్డి, బుక్కా ఈశ్వరయ్య, పసల శౌరయ్య, ఎల్.వీయాదవ్, సత్యనారాయణ, కస్తాల వెంకన్న, బ్రహ్మచారి పాల్గొన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని వ్యక్తి ఆత్మహత్య

రమేశ్ (ఫైల్)

కొండమల్లేపల్లి, జూలై 11 : మండలంలోని చింత చెట్టు తండా గ్రామపంచాయతీ పరిధిలోని పులిసింగ్‌తండాకు చెందిన నేనావత్ రమేశ్(32) గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పులిసింగ్‌తండాకు చెందిన నేనావత్ భాస్కర్, సక్కుబాయి కుమారుడు రమేశ్(32) పదేండ్ల క్రితం మిర్యాలగూడ మండలం మాటూరుతండాకు చెందిన భారతిని వివాహం చేసుకున్నాడు. కుటుంబ కలహాలతో 5 ఏండ్లుగా భారతి కాపురానికి రాకపోవడంతో మనస్తాపానికి గురై గురువారం సాయంత్రం పొలం వద్ద రమేశ్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి మృతదేహాన్ని దేవరకొండలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంమ్మూర్తి తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
PLOT FOR SALE
★నల్లగొండలో కలెక్టరేట్ దగ్గర డైట్ కాలేజ్ ఎదురుగా 282 గజాల కమర్షియల్ ప్లాటు అమ్మబడును. సంప్రదించగలరు. సెల్: 9912738000, 7780727743.
NT-323532
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638

వైద్య సేవల్లో లోపం లేకుండా చూడాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి

తిప్పర్తి: పీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ సిటీ, జులై 11 : పేదలకు అందించే విద్య, వైద్య సౌకర్యాలను ఎలాంటి లోపం లేకుండా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీ, కసూర్బా గాంధీ బాలిక విద్యాలయాలను గురువారం ఆయన తనిఖీ చేశారు.అనంతరం ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను మండుల నిల్వల రిజిస్టర్, ల్యాబ్ టెస్ట్‌ల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసవం కోసం జిల్లా కేంద్ర ఆస్పత్రికి పంపించిన వారి వివరాలను తెలుసుకొని ఫోన్ చేసి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. దవాఖానకు వచ్చే ప్రతి పేషెంట్ వివరాలు ఫోన్ నంబర్‌తో సహ రిజిస్టర్‌లో నమోదు అయ్యేలా చూడాలన్నారు. అనాధికారంగా విధులకు గైర్హాజరైన ఫార్మాసిస్ట్‌పై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. ల్యాబ్ రిపోర్టులు పంపించకపోవడంపై టెక్నిషియన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించి భోజన వసతులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు చేపట్టిన పాఠశాల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అన్నారు. మాడ్గులపల్లి మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌ను తిప్పర్తి కేజీబీవీలో నిర్వహిస్తున్నందున వసతులు ఇబ్బందిగా ఉన్నాయని కలెక్టర్‌కు తెలపడంతో వసతి ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని వేములపల్లి మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌కు మార్చాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి, ఎంపీడీఓ, తాసీల్దార్,కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉన్నారు.

విస్తృతంగా మొక్కలు నాటాలి

రామగిరి : వనమహోత్సవంలో భాగంగా రేపటి నుంచి వారం రోజులపాటు అన్ని గ్రామ పంచాయతీలలో విస్తృతంగా మొక్కలు నాటాలని కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి గురువారం జిల్లా, మండల స్థాయి ప్రత్యేకాధికారులు, గ్రామ పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. గ్రామ పంచాయతీల వారీగా కొత్తగా నాటిన మొక్కలు, చనిపోయిన వాటి స్థానంలో నాటిన మొక్కల వివరాలను సమర్పించాలన్నారు.. మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు యూనిట్లు, ఫ్లోర్మీ, పాడి గేదెలు, యూనిఫామ్ కుట్టడం యూనిట్లలో వచ్చే వారం నాటికి లబ్ధిదారులు ఎంపికను పూర్తి చేయాలన్నారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులన్నింటిని కేటగిరీల వారి విభజించి నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా, మండల అధికారులు వారి పరిధిలోని అన్ని ప్రభుత్వ సంస్థలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. ప్రత్యేకించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తనిఖీ వాటిలో తాగునీరు, శానిటేషన్, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయో చూడాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులన్నీటిని వచ్చే సోమవారం నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర ఆయా అంశాల వారీగా లక్ష్యాలు, సాధించిన పురోగతిని వివరించారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించే ఆలోచనలో ప్రభుత్వం

డీఎఫ్ఓ రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించే ఆలోచనలో ఉన్నందున, మొదటి విడుత టైగర్ రిజర్వు ఫారెస్ట్ లో ప్రాజెక్టును అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. సమావేశంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు దేశ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి

- సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ
- అనుముల మండలం పంగవానికుంటలో గ్రంథాలయం ప్రారంభం

హాలియా : మాట్లాడుతున్న జేడీ లక్ష్మీనారాయణ

హాలియా, జూలై 11: విద్యార్థులు సినిమా హీరోలను కాకుండా దేశ నాయకులను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్‌ను ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలని సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ సూచించారు. అనుముల మండలం పంగవానికుంట గ్రామంలో గురువారం జేడీ ఫౌండేషన్ ఫ్రెండ్స్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ గ్రంథాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖముఖిలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు క్రమశిక్షణ, ఏకాగ్రతతో ఎలాంటి విజయాలైన సాధించవచ్చునని అన్నారు. అనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ సహకారంతో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మర్రి లక్ష్మారెడ్డి, నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్‌సింగ్, ఎంఈఓ బాలూనాయక్, జేడీ ఫౌండేషన్ కన్వీనర్ కవిత, పర్యావరణవేత్త సురేశ్ గుప్తా, ఫ్రెండ్స్ యూత్ సొసైటీ ఫౌండర్ కొండానాయక్, అధ్యక్షుడు భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా పైపులైన్ పనులు

- మూడు నెలల్లో ఏడు సార్లు లీకేజీలకు మరమ్మతు

గురువారం మరమ్మతుల కోసం తీసిన గుంత

త్రిపురారం, జూలై 11 : మండలంలోని మారమ్మగుడి చౌరస్తా వద్ద మిషన్ భగీరథ పైపులైన్ లీకవడంతో 3 నెలలుగా అధికారులు ఒకేచోట ఏడుసార్లు తవ్వి మరమ్మతులు చేస్తున్నారు. అక్కడి నుంచి సుమారు 16 గ్రామాలకు నీళ్లు సరఫరా అవుతుండడంతో మొదటిసారిగా లీకవుతుందని గుర్తించిన అధికారులు మరమ్మతుల కోసం గుంత తవ్వి సరిగా పనిచేయకుండా పూడ్చడంతో లీకై గ్రామాలకు వెళ్లాల్సిన నీరు రోడ్డు వెంట వరదలా పారుతుంది. ఈ విషయమై ఏఈ ప్రవీణ్‌ను అడగగా ఈ సారి కాకుండా చూసుకుంటామని, ఇప్పుడే నా దృష్టికి వచ్చిందని తెలిపారు. కాగా పైపులైన్ ఓ దుకాణం ముందు నుంచి వెళ్తున్నది. దాంతో సూపర్‌వైజర్, వాటర్ లైన్‌మన్లు గుంత తీసిన స్థలాన్ని పూడ్చడానికి కంకర, ఇసుక, మెటీరియల్ దుకాణం యజమానే భరించాలని, అతడితోనే మెటీరియల్ తెప్పించారు. కూలీల ఖర్చు కూడా తనతోనే ఇప్పించినట్లు చికెన్ షాపు యజమాని షేక్ రషీద్‌అలీ తెలిపారు. గ్రామాలకు నీరు పోకుండా సరిగా పనిచేయని అధికారులపై, సూపర్‌వైజర్, లైన్‌మన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

'సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం'

దయనంద్‌ను సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ రేఖాశ్రీధర్‌రెడ్డి

కొండమల్లేపల్లి, జూలై 11 : సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని మాజీ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దయానంద్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అంకిత భావంతో పనిచేసినప్పుడు ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. అనంతరం దయానంద్ దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మల్లేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐబీ డీఈపై చర్యలు తీసుకోవాలని మంత్రికి వినతి

నిడమనూరు, జూలై 11:మండల కేంద్రంలోని నల్లచౌట చెరువు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఐబీ డీఈ, ఏఈపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ జాయింట్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నర్సింహ గురువారం హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. చౌట చెరువు 720 ఎకరాలు కాగా ప్రస్తుతం 100 ఎకరాల భూమి కబ్జాకు గురైనదని పేర్కొన్నారు. చౌటచెరువును సర్వే చేయి ంచడంతో పాటు చెరువు హద్దులు నిర్వహించి మినీ ట్యాంక్‌బండ్ పనులను ప్రారంభించాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతనబోయిన వెంకటయ్య తదితరులున్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, ప్రజాప్రతినిధులు

పీహెచ్‌సీలో స్వచ్ఛ పక్వాడ

మునుగోడు,జూలై11 : స్వచ్ఛ భారత్ లో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆవరణలో బీపీసీఎల్, కేహెచ్ఎల్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ పక్వాడ గురువారం చేపట్టారు. వైద్య అధికారులు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తచెదారం తొలగించి శుభ్రపరిచారు.ఈ సందర్భంగా పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఆసుపత్రికి ఆవసరమైన కొన్ని వస్తువులను సంస్థ ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో డాక్టర్లు నర్మద,మాధురి తో పాటు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

15 నుంచి అందుబాటులో టెక్నికల్ సర్టిఫికెట్లు : డీఈఓ

రామగిరి, జూలై 11: 2023, ఫిబ్రవరిలో నిర్వహించిన టెక్నికల్ సర్టిఫికెట్ల కోర్సు డ్రాయింగ్, టైలరింగ్ లోయర్, హైయర్ పరీక్షల ఓరిజినల్ మార్కుల మెమోలు ఈనెల 15 నుంచి కార్యాలయంలో అభ్యర్థులు తీసుకోవచ్చునని డీఈఓ భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఓరిజినల్ హాల్‌టికెట్ చూపించి మెమోలు తీసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కట్టంగూర్, జూలై 11 : చెర్వుఅన్నారం సబ్‌స్టేషన్ పరిధిలోని అయిటిపాముల, గార్లబాయిగూడెం, తేలువారిగూడెం గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఆర్ఎన్‌జే కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతు కారణంగా ఉదయం 7 నుంచి మధ్యాహ్నం12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు పేర్కొన్నారు.

డీఎస్సీ వాయిదా వేయాలి: బీఆర్ఎస్వీ

మర్రిగూడ, జూలై 11: డీఎస్సీని వాయిదా వేస్తే ప్రభుత్వానికేం నష్టం వాటిల్లుతుందో అర్థం కావడం లేదని బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి సుంకరి మల్లేశ్ గౌడ్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రూప్-1, టెట్, డీఎస్సీ పోటీ పరీక్షను వెంటనే నిర్వహిస్తే నిరుద్యోగులు ఎలా ప్రిపేర్ అవుతారని ప్రశ్నించారు.వారం రోజుల నుంచి నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి పట్ల మొండిగా వ్యవహరించడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు వారికి పోస్టింగులు ఇవ్వలేదని విమర్శించారు.

అక్రమంగా నిల్వ చేసిన చెరువు మట్టి స్వాధీనం

హాలియా, జూలై 11 : మండలం ఇబ్రహింపేట శివారులో సర్వే నంబర్ 126, 127 వ్యవసాయ భూమిలో అక్రమంగా నిల్వ చేసిన చెరువు మట్టిని తాసీల్దార్ జయశ్రీ పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించకుండా ఇటుకల తయారీ కోసం చెరువు మట్టిని అక్రమంగా నిల్వ చేసినందుకు రమణయ్యపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. దాదాపుగా 3,300 క్యూబిక్ మీటర్ల మట్టిని స్వాధీనం చేసుకున్నారు.

ఆర్థిక సాయం

మునుగోడు : పులిపలుపుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పందు భిక్షపతి గురువారం మృతి చెందాడు. బీఆర్ఎస్ మండల నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో బొల్గూరి నర్సింహ,ఓరుగంటి శంకర్, దోటి కరుణాకర్, బొల్గూరి శ్రీను, జనగం నర్సింహ, ఓరుగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): మండల కేంద్రానికి చెందిన పలు మృతుల కుటుంబాలను సామాజిక వేత్త పగడాల సైదులు గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన వన్నెకంటి ముసలయ్య భార్య, దాసరి ఇద్దయ్య తల్లి ఎల్లమ్మ ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10వేలు అందజేశారు. మండల కేంద్రానికి చెందిన ముత్తయ్య కాలు విరగడంతో అత డి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అం దించారు. పగడాల అన్వేశ్, ఇరిగి రవి, గూ డూరు వెంకటయ్య, శ్రీనివాస్, మహేశ్ ఉన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న సైదులు

వనమహోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: జడ్పీ ఉన్నత పాఠశాలలో మొక్కకు నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, జూలై 11 : వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రలోని జడ్పీ ఉన్న పాఠశాలలో గురువారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో సమస్యలను తెలుసుకున్నారు. సరిపడా టాయిలెట్స్ లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఐదు రోజుల్లో టాయిలెట్స్ అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం పాఠశాల ఆవరణలో మరో బిల్డింగ్ నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ హాస్టల్ ఉండే విద్యార్థుల సమస్యలు కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ఎంపీడీఓ పూజ, అధికారులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి

గట్టుప్పల్(చండూరు) పారిశుధ్య కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. మండలంలో గురువారం పలు ప్రైవేటు కార్యక్రమాలకు హాజరయ్యారు. అనంతరం వేతనాలు రావడం లేదని కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లారు. వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెల వేతనాలు వచ్చే విధంగా ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు. కార్మికుల వేతనాలు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్, అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో వనరులను సమకుర్చుకోవాలని, అందులో భాగంగానే ఇంటి పన్నులు విధిగా వసూలు చేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు ప్రతినెలా వేతనాలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు.

గుడితండాలో ఇండ్లలను రీ సర్వే

- డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం

కొండమల్లేపల్లి, జూలై 11: పెండ్లిపాకాల రిజర్వాయర్ పెంపులో భాగంగా ముంపునకు గురవుతున్న గుడితండాలో అన్ని గృహాలకు రీ సర్వే చేస్తామని డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం అన్నారు. తండాలో గృహాలకు ఎస్టిమేషన్ సరిగా చేయలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు గురువారం గ్రా మంలో గ్రామస్తులతో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు